AKSHARA TODAY

అక్షర టుడే

TOWARDS... TRUTH, TRUST, TREND

WWW.AKSHARATODAYNEWS.COM

9-10-2026 (Friday) MAIN EDITION

నిఘా నీడలో ఢిల్లీ..



అక్షరటుడే, ఢిల్లీ: సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కు వ్యతిరేకంగా సీజేపీ, ప్రతిపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధానిలో కఠిన భద్రతా చర్యలు చేపట్టారు. కేంద్రం 20 వేలకు పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని అపాయింట్ మెంట్లు, అధికారిక పర్యటనలు రద్దు చేసుకున్నారు. ఢిల్లీ సహా పొరుగు రాష్ట్రాల్లోని పరిస్థితులపై అత్యున్నతస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన ప్రదేశాల్లో భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్ వద్దు..



అక్షరటుడే, హైదరాబాద్ సిటీ: ట్యాంక్ బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ చేయవద్దని హైదరాబాద్ సీపీ సజ్జనార్ కోరారు. అర్ధరాత్రి రోడ్లపైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్‌లు చేయ వద్దని విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. సంతోషంగా నిర్వహించుకోవాల్సిన వేడుకలు కుటుంబాలకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు.

ఇండియాకు వచ్చేయండి..




అక్షరటుడే, నేషనల్ డెస్క్: భారత టెక్ కంపెనీలకు అమెరికా షాకిచ్చిన నేపథ్యంలో జోహో ఫౌండర్ శ్రీధర్ వెంబు కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని భారతీయులు వెంటనే దేశానికి తిరిగొచ్చి సరికొత్త ఇండియాను బిల్డ్ చేయండి అని విజ్ఞప్తి చేశారు. యూఎస్ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌లో భారతీయులదే ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు.

వాన్స్‌పై భారత్ ఆగ్రహం..



అక్షరటుడే, నేషనల్ డెస్క్: హెచ్–1బీ వీసాదారులు వలస కూలీలంటూ యూఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన కామెంట్స్‌పై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. చారిత్రక, వలసవాద వారసత్వాన్ని సూచించే టెర్మినాలజీ వాడడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. యూఎస్ నిర్ణయాలు ఇరు దేశాల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్నాయని హెచ్చరించింది.

బైఎలక్షన్స్‌లో దుమ్మురేపిన టీవీకే



అక్షరటుడే, నేషనల్ డెస్క్: తమిళనాడు ఉప ఎన్నికలలో అధికార టీవీకే పార్టీ అభ్యర్థి గెలిచారు. మధురాంతకం నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి మరగతం కుమారవేల్ సుమారు 17వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు. ధారాపురంలో సత్య భామ సమీప ప్రత్యర్థిపై 10వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

నవీ పిళ్లైకి నోబెల్ శాంతి బహుమతి



అక్షరటుడే, నేషనల్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. భారత మూలాలున్న మహిళకు ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కింది. దక్షిణాఫ్రికాకు చెందిన నవనీతమ్ 'నవీ' పిళ్లైను వరించింది. నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ కమిటీ ఈ అవార్డును ప్రకటించింది. అంతర్జాతీయ శాంతి, న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. 2008 నుంచి 2014 వరకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గా పనిచేసిన నవీ పిళ్లై.. రువాండా అంతర్జాతీయ క్రిమినల్ ట్రిబ్యునల్ అధ్యక్షురాలిగా, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు న్యాయమూర్తిగా కూడా సేవలందించారు. ఈ ఏడాది శాంతి పురస్కారం కోసం మొత్తం 287 నామినేషన్లు వచ్చాయి.



స్థానిక ఎన్నికలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్

- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
- 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తయిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వ హించాలని వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. హైకోర్టు ఇచ్చిన సమయం ప్రకారం ఆరు వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.

- అక్షరటుడే, ఏపీ

■ ఏపీలో నిర్వహణకు అనుమతి ■ 'సర్' పూర్తయితే కొత్త జాబితా ■ లేకపోతే పాత జాబితాతో ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే నోటిఫికేషన్ విడుదలలోపు సర్ ప్రక్రియ పూర్తైతే ఆ జాబితానే ప్రామాణికంగా తీసుకోవాలని ఎస్ఈసీకి సూచించింది. సర్ ప్రక్రియ పూర్తికాకపోతే పాత జాబితా ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సమర్థించింది. ప్రజా ప్రయోజనాలను అడ్డుకోవడమే.. వార్డుల పునర్విభజన అడ్డుకోవడం, ఎన్నికలకు ఆటంకం కలిగించడమంటే ప్రజా ప్రయోజనాలను అడ్డుకోవడమేనని సుప్రీం వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్ విషయంలో ఎన్యూమరేటర్లు, ప్రభుత్వం, కేంద్రం ఎవరికీ లేని సమస్య మీకెందుకని పిటిషినర్ తరపు లాయర్‌ను ప్రశ్నించింది.

బీసీ రిజర్వేషన్ల కేసు కొట్టివేత..

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత ధర్మాసనం కొట్టివేసింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును సమర్థించింది. 34 శాతం కోటాతో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటుతున్నాయంటూ.. ఏపీ ప్రభుత్వం జారీ చేసిన రెండు జీవోలను హైకోర్టు ఇటీవల కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తలుపుతట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం నిరాకరించింది.

95 లక్షల ఓట్ల తొలగింపు వార్త అవాస్తవం



అక్షరటుడే, హైదరాబాద్ సిటీ: తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్లను మాత్రమే ఏఎస్‌డీఈ కేటగిరీలో గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 92,88,187 నోటీసులు జారీ చేశామని చెప్పారు. 92,23,486 మంది ఓటర్లకు నోటీసులు అందగా.. తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు 74,62,851 మందిని అర్హులుగా గుర్తించామని తెలిపారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్లు 12,969 మంది మాత్రమే అని తెలిపారు. మరో 18,12,367 మంది ఓటర్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

అమెరికాలో 8 ఐటీ దిగ్గజాలకు ట్రంప్ షాక్..



అక్షరటుడే, నేషనల్ డెస్క్: అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న భారతీయ ఐటీ నిపుణులకు ట్రంప్ బిగ్ షాక్ ఇచ్చారు. ఎనిమిది దిగ్గజ ఐటీ కంపెనీలపై ట్రంప్ ప్రభుత్వం కీలక చర్య చేపట్టింది. ఈ జాబితాలో మైక్రోసాఫ్ట్, అడోబ్, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్‌టెక్, కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ ఉన్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, కార్మిక శాఖ మంత్రి కీత్ సోండర్లింగ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. విదేశీ ఉద్యోగుల నియామకంలో నిబంధనల దుర్వినియోగం జరుగుతోందని, అమెరికన్ల ఉద్యోగాలపై ప్రభావం పడుతోందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీంతో ఈ కంపెనీల నుంచి కొత్త పెర్మ్ దరఖాస్తులను స్వీకరించబోమని, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా ప్రాసెస్ చేయబోమని స్పష్టం చేసింది.

జైలర్‌గా పనిచేసిన చోటుకే ఖైదీగా..



అక్షరటుడే, నేషనల్ డెస్క్: అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటే భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో నిరూపించే విచిత్ర ఘటన రాజస్థాన్‌లో వెలుగు చూసింది. అజ్మీర్ మహిళా జైలు ఇన్‌చార్జిగా పనిచేసిన దివ్య చౌదరి, నిబంధనలను ఉల్లంఘించి జీవిత ఖైదు అనుభవిస్తున్న ఇద్దరు మహిళా ఖైదీలను జైలు రికార్డుల్లో నమోదు చేయకుండా తన సొంత ఫ్లాట్‌కు తీసుకెళ్లారు. అక్కడ వారితో ఇంటి పనులు, శుభ్రపరిచే పనులు చేయించినట్లు విచారణలో తేలింది. ఈ వ్యవహారం బయటకు రావడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నతాధికారులు దివ్యను వెంటనే సస్పెండ్ చేశారు. అనంతరం అరెస్టు నుంచి తప్పించుకోవడానికి రెండు నెలలుగా పరారీలో ఉన్న ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

షాకిచ్చిన గోల్డ్ రేట్స్..



అక్షరటుడే, బిజినెస్ డెస్క్: హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ భారీగా పెరిగాయి. ఇవాళ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,140 మేర పెరిగి రికార్డు స్థాయిలో రూ. 1,50,710కి చేరుకుంది. అదేవిధంగా ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1,050 ఎగబాకి ప్రస్తుతం రూ. 1,38,150 వద్ద పలుకుతోంది. మరోవైపు కేజీ వెండి ధర ఎలాంటి మార్పు లేకుండా రూ. 2,45,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

మస్క్ ఆరోపణలపై కేంద్రం కౌంటర్



అక్షరటుడే, నేషనల్ డెస్క్: భారత్‌లో స్టార్‌లింక్ సేవల అంశంలో స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. భారత్‌లో తన స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవల ప్రారంభాన్ని కొందరు ప్రభావవంతమైన వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యాన్ని కాపాడుకునేందుకు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అయితే ఈ వాదనలను కేంద్రం తోసిపుచ్చింది. కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. భారత్ ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని స్పష్టం చేశారు. స్టార్‌లింక్‌తో పాటు జియో శాట్కామ్, వన్‌వెబ్ సంస్థల భద్రతా పరిశీలనలు కొనసాగుతున్నాయని కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయ్యాకే స్పెక్ట్రమ్ కేటాయింపుపై తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

పెరిగిన ఫ్లైట్ ఛార్జీలు..



అక్షరటుడే, బిజినెస్ డెస్క్: విమాన ప్రయాణికులకు షాకిస్తూ ప్రముఖ విమానయాన సంస్థలు టికెట్ ధరలను పెంచేశాయి. విమాన ఇంధనం ధరలు విపరీతంగా పెరగడంతో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ సంస్థలు ఇంధన సర్‌ఛార్జీని పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఈ కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి. ఎయిర్ ఇండియా దేశీయ టికెట్లపై దూరాన్ని బట్టి రూ. 400 నుంచి రూ. 1,200 వరకు, అంతర్జాతీయ టికెట్లపై 55 నుంచి 215 డాలర్ల వరకు సర్‌ఛార్జీ పెంచింది. ఆకాశ ఎయిర్ కూడా దేశీయ సర్వీసులపై రూ. 375 నుంచి రూ. 1,150 వరకు, అంతర్జాతీయ మార్గాల్లో రూ. 2,500 వరకు అదనంగా మోపింది.

నవంబరు 25 నుంచి పౌల్ట్రీ ఎక్స్‌పో..

అక్షరటుడే, హైదరాబాద్ సిటీ: నగరంలోని ఎగ్జిబిషన్ సెంటర్ వేదికగా నవంబరు 25 నుంచి 27 వరకు '18వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో2026' ప్రదర్శన జరగనుంది. ఈ విషయాన్ని ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఢిల్లీలో జరిగిన సమావేశంలో వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల నుంచి పౌల్ట్రీ రంగానికి చెందిన నిపుణులు, దాదాపు 550 సంస్థల ప్రతినిధులు భాగస్వాములు కానున్నారు.

17th EDITION POULTRY INDIA OUR INDUSTRY SHOW 26 • 27 • 28 NOVEMBER 2025